## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.27-07-2018.**

# "ఆపరేషన్ ముస్కాన్" నిర్వహించిన విజయవాడ నగర పోలీసులు

## *15 మంది అనాథ వీధి బాలలు మరియు బాల కార్మికుల గుర్తింపు*

అనేక సామాజిక పరిస్థితుల నేపథ్యంలో తల్లిదండ్రుల నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురైన వారు అలాగే ఊహ తెలియని వయస్సులో కుటుంబం నుండి తప్పిపోయిన కొంతమంది బాలలు వారికి సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా చెడునడతకు త్వరగా ఆకర్షించబడి నేరస్థులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా మారడం, దోపిడీకి గురికావడం, మత్తు పానియాలు/పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో అనారోగ్యం మరియు ఇతర కారణాలతో చిన్న వయస్సులోనే మృత్యువాత పడుతున్న ఆందోళనకర సంఘటనలు ఉన్నాయి.

బాలల హక్కుల పరిరక్షణ మరియు వారికి మంచి భవిష్యత్ అందించడం ద్వారా వారి జీవితాలు బాగుపరచాలనే సంకల్పంతో విజయవాడ పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన **"ఆపరేషన్ ముస్కాన్"** కార్యక్రమంలో భాగంగా విజయవాడ పోలీస్ శాఖ అనాథ వీధి బాలలు మరియు బాల కార్మికులను గుర్తించడం జరుగుతుంది. పోలీసులు గుర్తించిన బాలల పూర్తి వివరాలు, ఇంటి నుండి బయటకు దారితీసిన పరిస్థితులను తెలుసుకుని వారి తల్లిదండ్రులకు లేదా కుటుంబ సభ్యులకు అప్పగించడం, అలాగే తల్లి దండ్రులు లేని బాలలను ప్రభుత్వ ఆర్గనైజేషన్‌లకు అప్పగించడం జరుగుతుంది.

పోలీస్ శాఖ చేపడుతున్న ఇటువంటి చర్యల ద్వారా వీధి బాలలు మరియు బాలకార్మిక వ్యవస్థ కనుమరుగయ్యేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. గుర్తించిన అనాథ బాలలను సి.డబ్ల్యూ.సి. ఆర్గనైజేషన్‌కు అప్పగించడం జరుగుతుంది. ఒక్క పోలీస్ శాఖతో కాకుండా ఛైల్డ్ వెల్ ఫేర్ ఆర్గనైజేషన్, బాలల సంరక్షణకు సంబంధించిన స్వచ్ఛంద సంస్థలు, ఛైల్డ్ కౌన్సిలర్‌లు, సైకాలజిస్టులు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వాములుగా చేయడం ద్వారా మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుంది.

ఈ క్రమంలో ది.27.07.18న పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధి నందు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో "ఆపరేషన్ ముస్కాన్" నిర్వహించి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఉండి కూడా నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురై నగరానికి చేరుకున్న బాలలను, ఊహ తెలియని వయస్సులో తప్పిపోయి రోడ్లపైన, ఫుట్‌పాత్‌లపైన నిద్రిస్తున్న పిల్లలు, అలాగే అనాథ బాలబాలికలు మొత్తం 15 మందిని రైల్వేస్టేషన్, పండిట్‌నెహ్రూ బస్‌స్టాండ్, హోటళ్ళు, రద్దీ కూడళ్ళు మరియు వాణిజ్య సముదాయాల వద్ద గుర్తించడం జరిగింది. వీరిలో 13 మంది బాలురు మరియు ఇద్దరు బాలికలు ఉన్నారు.

ప్రస్తుతం విజయవాడ పోలీసులు గుర్తించిన బాలల కుటుంబ నేపథ్యం, ఇంటి నుండి బయటకు వచ్చేందుకు దారితీసిన పరిస్థితులు, పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం 8 మందిని వారి తల్లిదండ్రులు లేదా కుంటుంబ సభ్యులకు మిగతా 7 మందిని సి.డబ్ల్యూ.సి. ఎన్‌జిఓ ఆర్గనైజేషన్ వారికి సంరక్షణ నిమిత్తం అప్పగించడం జరిగింది.

-- xx --